# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

## పశువైద్యుడు డా. బాలకృష్ణ



**తుగ్గలి, జులై 8 ( ప్రభ మనం న్యూస్):** వర్షాకాలంలో పాడి పశువులకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డా. బాలకృష్ణ సూచించారు. బుధవారం రామలింగయ్య పల్లె గ్రామంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులను చిటిక రోగం, నీలి నాలుక వ్యాధి, జబ్బ రోగం, దొమ్మ రోగం, లంపి చర్మవ్యాధి వంటి అంటువ్యాధుల నుంచి రక్షించేందుకు నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధులు ప్రబలకముందే పశువులకు టీకాలు వేయించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు రైతులు ఆర్థిక నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. పాడి రైతులు, పశుపోషకులు తమ పశువులకు అవసరమైన టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని, ఇందుకోసం సమీపంలోని రైతు సేవా కేంద్రం లేదా పశువైద్యశాల సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు. పశువుల ఆరోగ్య పరిరక్షణలో రైతులు నిర్లక్ష్యం చేయకుండా, వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని డా. బాలకృష్ణ సూచించారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

## జొన్నగిరి బోరు విద్యుత్ మోటార్ ఎక్కడ?.. అధికారులను నిలదీసిన మండల పరిషత్ సభ్యులు




**తుగ్గలి, జులై 8 ( ప్రభ మనం న్యూస్ ):** మండలంలోని గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని మండల పరిషత్ సభ్యులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం తుగ్గలి మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎర్ర నాగప్ప, రాంపురం ఎంపీటీసీ పుష్పవతి మాట్లాడుతూ తమ గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే జొన్నగిరి గ్రామపంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన విద్యుత్ బోరు మోటార్ ఎక్కడ ఉందో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన సామగ్రిపై పూర్తి వివరాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. ఇతర మండల పరిషత్ సభ్యులు కూడా తమ గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ, జడ్పీటీసీ పులికొండ నాయక్ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ తహసీల్దార్ సుదర్శనం, వ్యవసాయ అధికారి సురేష్‌బాబు, పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి, మారుతి ప్రసాద్, ట్రాన్స్‌కో ఇంజనీర్ సుజాత, ఐసీడీఎస్ సూపర్వైజర్ అంబికా, పంచాయతీ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకుడు కోతికొండ వెంకటేష్



**తుగ్గలి, జులై 8 ( ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని కోతికొండ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు కోతికొండ వెంకటేష్ బుధవారం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోతికొండ వెంకటేష్ మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి మరింత కృషి చేస్తామని, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ భేటీలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పార్టీ పరిస్థితులు, స్థానిక రాజకీయ అంశాలపై ఆరా తీసినట్లు తెలిపారు. అనంతరం కోతికొండ వెంకటేష్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు పొందారు.

# మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి ఉత్సవాలు





**తుగ్గలి, జులై 8 ( ప్రభ మనం న్యూస్ ):** మండల కేంద్రం తుగ్గలిలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి ఉత్సవాలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. తదనంతరం తుగ్గలి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని రోగులకు బెడ్లను పంపిణీ చేసి సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. వైఎస్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ, జడ్పీటీసీ పులికొండ నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఉప్పర్లపల్లె ప్రభాకర్ రెడ్డి, పెండేకల్ భాస్కర్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, శభాష్‌పురం హనుమంతు, అట్లా గోపాల్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, నారాయణ నాయక్, ఎర్ర నాగప్ప, అమీనాబాద్ రామాంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డే వెంకటరాముడు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి, జల్లా సుంకన్న, భీమా నాయక్, ముక్కెళ్ల బండపల్లి వెంకటేష్, మామిళ్ళకుంట సత్తప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బోయ ఉరుకుందు మృతి పార్టీ కి తీరని లోటు



**మంత్రాలయం , జూలై 8,మనం న్యూస్ ;-** మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన బోయ ఉరుకుందు మృతి తెలుగు దేశం పార్టీ కి తీరని లోటు అని టీడీపీ యువ నాయకులు బెస్త పవన్ కుమార్ అన్నారు. బుధవారం బోయ ఉరుకుందు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ టీడీపీ నాయకులు బెస్త పవన్ కుమార్ మంత్రాలయం టిడిపి నియోజకవర్గంలో ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలు మేరకు పవన్ కుమార్ మృతున్ని ఇంటికి వెళ్లి బోయ ఉరుకుందు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మట్టి ఖర్చులకు రూ. 20వేలు సహాయం చేశారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ మేము చూసుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

# వరుణ దేవునికోసం ఆశగా ఎదురుచూస్తున్న అన్నదాతలు



**తుగ్గలి జూన్.8( ప్రభ మనం న్యూస్ ):** మండలంలోని తుగ్గలి లో ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు రావడంతో అన్నదాతను మురిపించి మరిపించి పూర్తిగా ముంచేయడం జరిగింది. వర్షం వచ్చిందని అన్నదాత ముందుగానే తమ పంటను సాగు చేసుకుని సంతోషంగా ఉన్న సమయంలో సరైన సమయంలో వర్షాలు రాకపోవడంతో అన్నదాత ల ఆశలు ఆవిరై పోయాయి. భూమిలో నాటిన విత్తనాలు భూమిలోనే ఉండిపోయింది కొద్దిపాటి వర్షాన్ని కి మొలకెత్తిన మొక్క ఆకాశంగా వరుణ దేవుడి కొరకు ఎదురుచూస్తుంది అయినా కూడా వరణదేవుడు కరుణ చూపకుండా అన్నదాతల జీవితాలలో చెలగాటము ఆడుతున్నాడు. తుగ్గలి మండలంలోని దాదాపు గా కొన్ని వేల ఎకరాల పైగా వర్షం పైనే ఆధారపడి పంటలను సాగు చేసుకోవడం జరుగుతుంది ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు రావడంతో పత్తి మిరప విత్తనాలు వేరుశనగ ఉల్లిగడ్డ వంటి పంటలను రైతులు సాగు చేసుకుని ముందుగానే వేసుకున్న విత్తనాలు వర్షం రాకపోవడంతో విత్తనాలు భూమిలోనే మొలక వచ్చి ఎండిపోయాయి దాదాపు 45 రోజులు పైగా వర్షాలు రాకపోవడంతో అన్నదాతల గుండె చేరువై పోయింది దాదాపు గా ఎకరానికి ఐదువేల నుండి పది వేల వరకు విత్తనాలు ఎరువులు కు పెట్టుబడి పెట్టి పూర్తిగా అప్పులలో ఇరుక్కుపోయి అన్నదాత లు తీవ్ర ఇబ్బంది పడుతూ ఉన్నారు దీనికి తోడుగా ఎరువుల ధరలు కూడా విరీతంగా పెరగడంతో అప్పులు చేసుకుని పంటలను సాగు చేసుకుని వరుణ దేవుడు మాత్రమే కరుణించలేదని బోరన విలపిస్తున్నారు. ఇప్పటికే వరణ దేవుడు రాక పంటలు ఎండిపోయి ఎడారిగా మారాయని అన్నదాత తన ఆవేదనను వ్యక్తి చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పంట పొలాలను పరిశీలించి కరువు మండలాలగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. అలాగే వరుణ దేవుడి రాక కోసం వేయి కళ్ళతో అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.

# రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## రైతు ఆర్థిక సహాయం అందజేత

## మంత్రాలయం మండలంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

## వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ కుమార్ రెడ్డి






**మంత్రాలయం , జూలై 8,మనం న్యూస్ ;-** రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కూడలిలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సృష్టికర్త పేదల గుండెల్లో నిలిచిన చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్సార్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ప్రదాత అన్నారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అన్నారు. అలాగే మండలంలోని మాలపల్లి , రచ్చుమర్రి , వగరూరు , తుంగభద్ర , ఖగ్గల్ , కాచాపురం , రాంపురం , తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు ఆర్థిక సహాయం అందించిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డి ;- ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా మంత్రాలయం గ్రామానికి చెందిన సురేష్ అనే రైతు వృషభాలు తుంగభద్ర నదిలో మునిగి మృతి చెందాయి. ఈ విషయాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ కుమార్ రెడ్డి దృష్టికి స్థానిక వైసీపీ నాయకులు తీసుకువెళ్ళారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రైతు సురేష్ కు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ భీమ్ రెడ్డి , మండల ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి, న్యాయవాది లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ భీమయ్య, కురువ మల్లికార్జున ,బొంబాయి శివ, , రొగప్ప ,రాఘవేంద్ర రవి రెడ్డి,మల్లికార్జున రాము, రామాంజనేయులు యోహాను, కాయ్యాను, తదితరులు పాల్గొన్నారు

# రైతు రాజ్యంలో పుట్టిన బిడ్డ దివంగత నేత వైయస్సార్..!!

## రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు - ఆలూరు నియోజకవర్గము పరిశీలికులు ఆర్,పురుషోత్తమ రెడ్డి

## వైకాపా మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి





**పెద్దకడుబూరు, జూలై,08,ప్రభ మనం:** నేడు అపర భగీరథుడు, రైతు బాంధవుడు, విద్యా ప్రదాత, ఆరోగ్యశ్రీ ప్రధాత, మరపురాని మహానేత దివంగత డాక్టర్ “వైయస్ రాజశేఖర్ రెడ్డి” గారి 77వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వైకాపా మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, స్వగృహం నుండి రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు ఆలూరు నియోజకవర్గము పరిశీలికులు ఆర్,పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో బుదవారం వైకాపా నాయకులు,కార్యకర్తలతో భారీగా ర్యాలీతో వెళ్లారు..అనంతరం స్థానిక బస్టాండ్ దగ్గర మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి భారీగా గజమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ వైయస్సార్ జోహార్ వైయస్ఆర్.. జై జగన్ రాజన్న రాజ్యం చిరస్థాయి”, “వైఎస్సార్ ఆశయాలే మా మార్గం” అంటూ కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. మంత్రాలయం శాసన సభ్యులు ఎమ్మెల్యే, వై,బాలానాగిరెడ్డి,వైకాపా జిల్లా యువనాయకులు వై,ప్రదీప్ రెడ్డి, ఆదేశాలు మేరకు వైఎస్ఆర్ నివాళి అనంతరం రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు - ఆలూరు నియోజకవర్గము పరిశీలికులు ఆర్, పురుషోత్తమ రెడ్డి,వైకాపా మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనా కాలంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆయన పేదల కోసం అమలు చేసిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలు సమాజంలో విపరీతమైన మార్పులు తెచ్చాయని గుర్తుచేశారు. నిరుపేదలు, రైతులు, విద్యార్థుల అభ్యున్నతి కోసం వైఎస్సార్ అందించిన విశేష సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని,ఆయన చూపిన ప్రజా సంక్షేమ పతకాలు కూడా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజాపాలనను అందించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డిద్ది కట్టి రఘురాం, విజయేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమపురం పూజారి ఈరన్న,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మండలం విభాగం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, వైసిపి తాలూకా విభాగం అధ్యక్షులు ముక్కరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల ఆర్లప్ప,జాము బ్రదర్స్, వైఎస్ఆర్సిపి నాయకులు మోట్రూ దస్తగిరి,జె.ప్రసాద్, మేకల రాజు, బొజ్జప్ప,కోరువ సుందరం,సుధాకర్,శాంతిరాజు,ఈరన్న,రామాంజనేయులు,సునీల్,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



